## ఇంటింటి ప్రచారంలో పువ్వాడ వసంతలక్ష్మి


ప్రచారం నిర్వహిస్తున్నవసంతలక్ష్మి

ఖమ్మం, అక్టోబర్ 20: ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి శుక్రవారం నగరంలోని 55వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆ డివిజన్‌లో ప్రతి ఇంటికి వెళ్లి మంత్రి అజయ్‌కుమార్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్పొరేటర్ మోతారపు శ్రావణి, మహిళా విభాగం నాయకులు షకీనా తదితరులు ఆమె ఉంట ఉన్నారు.

## కొనసాగుతున్న దేవీ నవరాత్రులు

### శోభాయాత్రను ప్రారంభించిన మంత్రి పువ్వాడ దంపతులు


శోభాయాత్రలో మంత్రి పువ్వాడ దంపతులు

ఖమ్మం, అక్టోబర్ 20: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుట్టలబజార్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవీ మాత మహాలక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. సామూహిక కుంకుమార్చనల కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, వసంతలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం భక్తజన సందోహంతో, మాలధారణ వాసవీ మాతలతో నగర సంకీర్తన, మహిళల కోలాట ప్రదర్శనలతో అమ్మవారి రథోత్సవ శోభాయాత్రను మంత్రి ప్రారంభించారు. పునుకొల్లు నీరజ, పగడాల నాగరాజు, వేములపల్లి వెంకన్నబాబు, మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, దేవత అనిల్ కుమార్, కొత్తమాసు హేమసుందర్‌రావు, గోళ్ళ భాస్కరరావు, బిజ్జల ఈశ్వర్‌రావు, దేవరశెట్టి పూర్ణచంద్రరావు, వెంకట వీరభద్రరావు, శ్రీనివాసరావు, రమేశ్, సుదర్శన్‌రావు పాల్గొన్నారు.

రఘునాథపాలెం, అక్టోబర్ 20: దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గాభవానీ అమ్మవారి మండపాల వద్ద ఉత్సవ కమిటీలు శుక్రవారం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించాయి. ఖమ్మం నగరం పాండురంగాపురంలోని రామలింగేశ్వర ఆలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్లు, మలీదు వెంకటేశ్వర్లు, దండా జ్యోతిరెడ్డి ప్రారంభించారు. కృష్ణ, ఉపేందర్, మాధవరావు, శీలం శ్రీను, జీ గోపి, ముక్కపాటి శ్రీను, సురేశ్, ఉపేంద్రాచారి, వీరన్న, నర్సింహారావు, కృష్ణారెడ్డి, తిరుపతిరావు, యం శ్రీను, లింగయ్య, రాంబాబు, హాతీరాం, జీ శ్రీను, ఏ శ్రీను, జోగయ్య, హెచ్ ప్రసాద్, రజీం, బాబూరావు, జీ భద్రయ్య, సుబ్బారావు పాల్గొన్నారు.

## దుర్గమ్మ మండపాల వద్ద అన్నదానం

కూసుమంచి రూరల్, అక్టోబర్ 20: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు గ్రామాల్లో దుర్గామాత మండపాల వద్ద శుక్రవారం అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలకు అమ్మవారి మండపాల వద్ద అక్షరాభ్యాసం చేయించారు. గ్రామాల్లోని మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు.


కలెక్టర్ వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

# అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం, అక్టోబర్ 20: అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులకు పీవో, ఏపీవోల విధులపై చేపట్టిన శిక్షణ, అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. పీవో, ఏపీవోలు పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి వుండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఎన్నికల అధికారులు, బ్యాలెట్ యూనిట్, ఏజెంట్ల సీటింగ్ నమూనా మేరకు చేపట్టాలన్నారు. పోలింగ్ యంత్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురైనప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు-1, 2, 3 ఎన్నికల సందర్భంలో ఏ విధులు నిర్వర్తించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. బూత్ ఆక్రమణ, అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, క్యూ నిర్వహణ ఎలా చేయాలి, ఓటర్ల గుర్తింపు ఏ విధంగా చేపట్టాలి, ఓటింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓటింగ్ యంత్రాల సీలింగ్, ఎన్నికల పత్రాల సీలింగ్, చట్టబద్ధమైన ఫారాలు పూరింపులపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అన్నారు. పీవో హ్యాండ్ బుక్ పూర్తిగా చదివి తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రెయినర్లు శ్రీరామ్, మదన్ గోపాల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలింగ్ అధికారుల విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

### ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం, అక్టోబర్ 20: నూతన కలెక్టరేట్‌లోని ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను కలెక్టర్ వీపీ గౌతమ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్‌కు వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను కలెక్టర్ పరిశీలించారు. సీ విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సీ విజిల్ యాప్ ద్వారా 91 ఫిర్యాదులు రాగా పరిష్కరించామని, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 411 కాల్స్ వచ్చినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి ద్వారా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 21 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలు అమర్చినట్లు, అట్టి సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్ ద్వారా నిఘా పెట్టాలన్నారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950, 9063211298లకు కాల్ చేసి ఫిర్యాదులు, సందేహాలు పరిష్కరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సీపీవో ఏ.శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు రాంబాబు, రంజిత్ ఉన్నారు.

### అన్ని పార్టీలు బూత్ ఏజెంట్ల జాబితా ఇవ్వాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

## ప్రచారాలకు 'సువిధ'లో దరఖాస్తు చేయాలి

ఖమ్మం, అక్టోబర్ 20: జిల్లాకు కేటాయించిన ఈవీఎంల మొదటి రాండమైజేషన్ ప్రక్రియను నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు కేటాయించిన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్‌లను మొదటి రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా జిల్లాలోని నియోజకవర్గాలకు కేటాయించనున్నట్లు తెలిపారు. జిల్లాకు ఎన్నికల సంఘం నుంచి 3002 బ్యాలెట్, 2390 కంట్రోల్ యూనిట్లు, 2343 వీవీ ప్యాట్లు కేటాయించగా, ఫస్ట్ లెవల్ చెకప్ తర్వాత 2899 బ్యాలెట్, 2289 కంట్రోల్ యూనిట్లు, 2242 వీవీ ప్యాట్ లను జడ్పీలోని గోడౌన్‌లో భద్రపరిచామన్నారు. జిల్లాలో 1455 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 355, పాలేరులో 289, మధిరలో 268, వైరాలో 252, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 291 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 3 సార్లు రాండమైజేషన్ ప్రక్రియ చేపట్టి రాజకీయ పార్టీల ప్రతినిధుల అంగీకారంతో కలెక్టర్ ఆమోదించారు. సత్తుపల్లి పట్టణంలో 190 వ నెంబర్ పోలింగ్ కేంద్రంలో ఈ నెల 4న తుది పబ్లికేషన్ పిదప 16 వందల పైచిలుకు ఓటర్లు ఉండగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఆక్జిలరి పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రచార అనుమతులకు సువిధ పోర్టల్‌లో 48 గంటల ముందుగా దరఖాస్తు చేయాలన్నారు. ఎన్నికల్లో అభ్యర్థుల వ్యయ నియంత్రణకు ప్రచార ఖర్చులు ఖరారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్ల జాబితా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, పసునూరి శ్రీనివాస్, జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, ఆర్. ప్రకాష్, పి. దుర్గాప్రసాద్, ఎన్. సత్యంబాబు, జి. కృష్ణ, కె.కరుణాకర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

### క్షేత్రస్థాయి అనుభవానికి ప్రాముఖ్యత ఉంది

ఖమ్మం, అక్టోబర్ 20: పరిపాలనలో క్షేత్ర స్థాయి అనుభవానికి ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని కలెక్టర్ గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని గ్రామాల్లో సామాజిక ఆర్థిక స్థితిగతులపై అనుభవ పూర్వమైన అభ్యాసానికి వచ్చిన భారత ప్రభుత్వ సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్‌కు చెందిన 2022 బ్యాచ్‌కు చెందిన అసిస్టెంట్ సెక్షన్ అధికారులతో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్, వారి క్షేత్రస్థాయి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయి అవగాహనకు జిల్లాలో ఈ నెల 16 నుంచి 20 వరకు గ్రామాల్లో పర్యటించి గ్రామీణ సామాజిక, ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేసినట్లు వారు కలెక్టర్‌కు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందుతున్నట్లు వారు వివరించారు. సహాయ సెక్షన్ అధికారుల బృందాలు బోనకల్ మండలం ముష్టికుంట, కూసుమంచి మండలం గట్టుసింగారం, వైరా మండలం విప్పాలమడక, కొనిజర్ల మండలం గుబ్బగుర్తి, సింగరేణి మండలం భాగ్యనగర్ తాండాల్లో క్షేత్రస్థాయి అధ్యయనం చేశారు. పథకాల లబ్ది చిట్టచివరి లబ్దిదారునికి అందేలా చూడాలన్నారు. డీఆర్డీవో విద్యాచందన, కేంద్ర సెక్రటేరియట్ సర్వీస్ అసిస్టెంట్ సెక్షన్ అధికారులు ఉన్నారు.

# కలెక్టరేట్‌లో బతుకమ్మ ఉత్సవాలు

ఖమ్మం, అక్టోబర్ 20: నూతన కలెక్టరేట్‌లో శుక్రవారం మహిళా ఉద్యోగులు సంబురంగా బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. శాసనసభ సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ సంబరాల్లో ఎన్నికల భావనతో చేపట్టిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. సీ విజిల్‌ను ప్రతి ప్రభుత్వ ఉద్యోగి డౌన్లోడ్ చేసుకోవాలని, యువతకు అవగాహన కల్పించి డౌన్లోడ్ చేయించాలని అన్నారు. డబ్బు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నైతికతతో ఓటు వేయాలన్నారు. డబ్బు ప్రభావం లేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టే సామాజిక బాధ్యతను ప్రతిఒక్కరూ సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, డీఆర్డీవో విద్యాచందన, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, డీడబ్ల్యూవో సుమ, జిల్లా అధికారులు, మహిళలు సిబ్బంది పాల్గొన్నారు.


బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్


బతుకమ్మ ఉత్సవాల్లో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్

### పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ పరేడ్ మైదానంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ ఆయన సతీమణి హృదయ మేనాన్ గౌరమ్మకు పూజ చేసి ప్రారంభించారు. పోలీస్ కుటుంబాల వారు బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి రంగురంగుల బతుకమ్మలుగా సుందరంగా అలంకరించారు. మహిళలు పెద్దఎత్తున బతుకమ్మలను తీసుకొచ్చి ఒకచోట ఉంచి ఆడిపాడారు. మహిళలు అధిక సంఖ్యలో రావడంతో పరేడ్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు, ఏసీపీలు హరికృష్ణ, గణేశ్, బస్వారెడ్డి, ప్రసన్నకుమార్, సాంబరాజు, నర్సయ్య, ఆర్ఐలు శ్రీశైలం, సీఐలు స్వామి, కుమారస్వామి, శ్రీహరి, చిట్టిబాబు, శ్రీధర్, సతీశ్, అక్తరూనీసాబేగం తదితరులు పాల్గొన్నారు.